పత్రికాప్రకటన కాకినాడ జనవరి 06, 2020.

జిల్లాలో గల మంచినీటి, ఉప్పు నీటి, చెరువులను క్రమబద్దీకరించుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టరు మరియు డిఎల్‌సి ఛైర్మన్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ మంచినీటి చెరువుల క్రమబద్దీకరణకు 539 ఎకరాల సాగుకు వచ్చిన 150 ధరఖాస్తులకు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. అదే విధంగా 510 ఎకరాల్లో ఉప్పునీటి సాగు నిమిత్తం వచ్చిన 102 ధరఖాస్తులు జిల్లా స్థాయి కమిటీ ఆమోదం పొంది తదుపరి ఉత్తర్వులు నిమిత్తం చెన్నై ఆక్వాకల్చర్ అధార్టికి పంపుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని కలక్టరు తెలిపారు. ఉప్పలగుప్తం మండల కిత్తన చెరువులో నిబంధనలకు వ్యతిరేకంగా ఆక్వాసాగు చేయుచున్న 30 ధరఖాస్తులను కమిటీ తిరస్కరించడం జరిగిందన్నారు. అలాగే ఈ నెల 4వ తేదీ నాటికి దరఖాస్తులు చేయకుండ ఆక్వాసాగు కొనసాగిస్తున్న వారి యొక్క మోటారు తదితర విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ తొలగించుటకు చర్యలు చేపట్టాలని కలక్టరు మత్స్యశాఖ డి.డి ని ఆదేశించారు. ఈ నెల 4వ తేదీకి ముందు వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరితగతిన క్రమబద్దీకరించుటకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ క్రమబద్దీకరణకు గ్రామ స్థాయిలో విలేజ్ మత్స్య అసిస్టెంట్లకు లక్ష్యాలు నియమించి పూర్తి చేయించుటకు చర్యలు చేపట్టాలని కలక్టరు సంబంధిత డిడిని ఆదేశించారు.

ఈ సమావేశంలో మత్స్యశాఖ ఉపసంచాలకులు జయరావు, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ ఎ.రామారావునాయుడు, గ్రౌండ్ వాటర్ డిడి విజయకుమార్, వ్యవసాయ శాఖ డిడి రామారావు, ఇరిగేషన్ ఎఇ, ఆక్వారైతు ఎమ్.సూర్యరావు, స్వామి నాధన్ పౌండేషన్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)